


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153
# వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 71 | సోమవారం 10 ఆగష్టు 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## కూటమి రాజకీయాలలో... మహేష్ నాయుడు రాజకీయం.. నేటి యువతరానికి ఆదర్శం...!

-వాల్మీకి సామాజిక వర్గంలో కర్నూలు -నంద్యాల ఉమ్మడి జిల్లాలలో పేద ప్రజలకు అండగా
-త్వరలోనే కూటమిలో ఊహించని నామినేటెడ్ పదవుల్లో రాజకీయాలు
-రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలలో ఓ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా అవకాశం
-నిఘవర్గాలలో మెండుగా గుసగుసలు
-రాజకీయంలో ఎంత ఎదిగిన అందరివాడు మహేష్ నాయుడు
-బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజాసేవలో ముందుకు
-ఉమ్మడి జిల్లాలలో కీలక రాజకీయాల యువ నాయకత్వం మహేష్ నాయకుడికే దక్కింది





నంద్యాల ఆగస్టు 9 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సర్వద్రిక ఎన్నికల ముందు టిడిపి పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడిని కార్యకర్తను గుర్తుపెట్టుకుని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క నాయకుడికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ పెద్దలు చెప్పిన మాటలు నాయకుల్లో కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహంగా రాజకీయాన్ని కొనసాగించారు ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలలో అన్ని సామాజిక వర్గాల నాయకులకు సమన్వయం చేస్తూ కూటమిపాలనలో నామినేటెడ్ పదవుల్లో పేరు మోసిన యువనాయకత్వానికే పెద్దపీట వేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదివరకే చెప్పిన మాటలు పాఠకులకు అందరికీ తెలిసింది అయితే సీమ రాజకీయాలలో వాల్మీకి సామాజిక వర్గంలో ప్రాధాన్యత కల్పిస్తూ యువ నాయకత్వ రాజకీయం కోసం ముఖ్యమంత్రి ఆశీస్సులు మెండుగా ఉన్న నంద్యాల- కర్నూలు ఉమ్మడి జిల్లాలలో టిడిపి పార్టీ సీనియర్ యువ నాయకులు మహేష్ నాయుడు రాజకీయం నేటి యువతరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని చెప్పవచ్చు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ నిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ ప్రజాసేవలో రాజకీయంగా ముందుకు దూసుకెళు_న్నారు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహేష్ నాయుడు కు ఊహించని నామినేటెడ్ పదవిలో కీలక రాజకీయం చేపట్టనున్నట్లు విశ్వనీయ వర్గాల సమాచారం రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలలో నంద్యాల జిల్లాలో ఎమ్మెల్సీ రేసులో మహేష్ నాయుడు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు మేధావులు విద్యావంతులు ప్రజా ప్రతినిధుల దగ్గర మహేష్ నాయుడు మాటనే వినిపిస్తుంది ఉమ్మడి జిల్లాలలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓ నియోజకవర్గానికి మహేష్ నాయుడు కు వాల్మీకి సామాజిక వర్గంలో శాసన సభ్యులుగా అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి నంద్యాల జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గం పగిడాల మండలం వనములపాడు గ్రామానికి చెందిన మహేష్ నాయుడు తన రాజకీయ ప్రస్థానంలో ఓ ప్రత్యేక చరిత్ర సృష్టించాడు కూటమి పాలనలో కీలక రాజకీయాలలో తనకంటూ ఓ ప్రత్యేక క్యాడర్ ఏర్పాటు చేసుకొని యువ నాయకత్వం తో రాజకీయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముందుకు దూసుకెళ్తున్నారు ప్రస్తుతం మహేష్ నాయుడు సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా కొనసాగుతున్నప్పటికీ ఉమ్మడి జిల్లాలలో ప్రజల కోసం ఓ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా మహేష్ నాయుడు ప్రజాసేవలో రాజకీయ సేవలు అందించాలని ప్రజలు ఆశిస్తున్నారు ఏది ఏమైన ప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి రాజకీ యాలలో మహేష్ నాయుడు తనదైన శైలిలో రాజకీయ ముద్ర వేసుకొని అన్ని సామాజిక వర్గాల ప్రజలతో కలిసి మెలిసి వెళ్తున్న యువ నాయకత్వం రాజకీయం మహేష్ నాయుడుకే దక్కిందని చెప్పవచ్చు

## గుంత కందాల గ్రామం లో ఘనంగా గంగమ్మ తల్లి జాతర



వెలుగోడు ఆగస్టు 9 వార్త సాక్ష్యం

వెలుగోడు మండలంలోని గుంతకందాల గ్రామంలో ఆదివారము గంగమ్మ జాతరను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంగమ్మ తల్లి అంటే గ్రామ దేవత. ముఖ్యంగా రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల్లో అమ్మవారిని "శీతల దేవత" గా పిలుస్తారు .గ్రామం లోని మహిళలు కొత్త కుండలో పొంగలి, పులిహోర, చక్కెర పొంగలి వండి బోనం కుండలో పెట్టి , పైన వేపాకు, నిమ్మకాయ లతో గుడి వద్దకు వచ్చారు . ముందుగా బొల్లిఆవు ను గ్రామం లో ఊరేగింపుగా తిప్పారు.అమ్మవారి విగ్రహానికి పసుపు, కుంకుమ, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అమ్మవారికి పసుపుచీర, పూల దండలు, గాజులు పెట్టి అలంకరిశీచారు. నుదుట పెద్ద కుంకుమ బొట్టు పెట్టారు.మహిళలు తలపై బోనం కుండలు పెట్టుకొని "అమ్మా తల్లి" అంటూ డప్పులతో గ్రామం నుంచి ఊరేగింపుగా ఊరి వెలుపల ఉన్న గంగమ్మ గుడి వద్దకు వచ్చి అమ్మవారికి నైవేద్యం పెట్టారు.మొక్కు తీర్చుకోవడానికి పొట్టేళ్లను , కోడిని బలి ఇచ్చారు.దాని రక్తాన్ని అమ్మవారి పాదాల దగ్గర సమర్పిశీచారు. ఆ తర్వాత ప్రసాదంగా భక్తులకు పంచారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

-ప్రతి నేల కలెక్టర్ పర్యవేక్షణ జరగాలి
-మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ డిమాండ్



నంద్యాల ఆగస్టు 9 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సదుపా యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నిధులు అధికంగా కేటాయించి ఆ నిధులను సక్రమంగా ఖర్చు చేసేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని అలగే విద్యార్థుల కు మంచి ఆహారం,బట్టలు,మంచినీరు, క్రమ శిక్షణ తో కలిగిన విద్య అందించాలి అని అలాగే ప్రతి నేల కలెక్టర్ పర్యవేక్షణ జరిగితే పాఠశాలల , హాస్టల్ పరిశుభ్రత బాగుంటదని అలాగే ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యాభ్యాసం మరియు హాస్టల్ వసతులు ఎలా ఉన్నాయో పర్యవేక్షించాలని ముఖ్యంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం చదువు ఉచితంగా ఇవ్వగలిగితే విద్యార్థులు అధిక శాతం చదువుకు మొగ్గ చూపుతారని గురుకుల పాఠశాలలో ప్రతిచోట సదుపాయాలు కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుందని తగిన సదుపాయాలు కల్పించి వారు చదువుకి తోడ్పడు బడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థులను జాయిన్ చేయాలంటే అధిక సదుపాయాలు కల్పించి ప్రజలలో ఉన్న అపోహలను పారద్రోలేల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పుష్ప రాజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలి





-కృష్ణా,గుడివా నియోజకవర్గల లో మాలమహానాడు సమావేశం
-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్
-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు
-కృష్ణా జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా కొంగల దిలీప్ కుమార్ ఎంపిక
-ఎంబిబిఎస్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెసిన G.O.No: 102 వెంటనే రద్దు చేయాలి
-రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఇచ్చిన G.O.No: 151 అమలు చేయాలి
-ప్రజా పాలకులకు ఓట్లు వేసి గెలిపించిన ఎస్సీ ఎస్టీ బీసీ , మైనారిటీ విద్యార్థులకు న్యాయం చేయాలి
-ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను 100% దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలి
-1950వ సంవత్సరం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

విజయవాడ ఆగస్టు 9 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాలల హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు నల్లి రాజేష్ పేర్కొన్నారు. ఆదివారం కృష్ణ, గుడివాడ జిల్లాల పరిధిలోని నియోజకవర్గాల స్థాయిలో మాల మహానాడు ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం గుడివాడ,కృష్ణ జిల్లాలలో నూతన మాల మహానాడు కమిటీని నియమించడం జరిగిందని తెలిపారు ఈ కృష్ణ జిల్లాకు మాల మహానాడు అధ్యక్షుడిగా కొంగల దిలీప్ కుమార్ ను ఎంపిక చేసినట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎంబిబిఎస్ అడ్మిషన్ల కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 102 వల్ల మెరిట్ ఉన్న ఎస్సీ , ఎస్టి , బిసి , మైనార్టీ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరిలో కాకుండా రిజర్వేషన్ కేటగిరీలోని వెబ్ ఆప్షన్ పెట్టుకోమనడం వల్ల రిజర్వేషన్ కేటగిరీలో సీట్లు సాధించగలిగే విద్యార్థుల సీట్లు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో జీవో నెంబర్ 102 ను రద్దుచేసి విద్యార్థులందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న జీవో నెంబర్ 151 ను అమలుచేసి తమకు ఓట్లు వేసి గెలిపించిన ఎస్సీ , ఎస్టి , బిసి , మైనారిటీ విద్యార్థు లకు అండగా నిలబడి వారికి న్యాయం చేసి ఈ బడుగు బలహీన వర్గాలపై ఈ రాష్ట్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా మాల మహానాడు సీనియర్ నాయకులు పొంగులేటి జయరాజు మాట్లాడుతూ నల్లి రాజేష్ దళిత సమస్యల పైన దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కొనసాగించాలని రాష్ట్రమంతా పర్యటిస్తున్న ఇటువంటి యువరక్తానికి మనం అందరం సపోర్టుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్గానైజింగ్ కార్యదర్శి గుండే నగేశ్ రాష్ట్ర లీగ్ల కన్వీనర్ తోర్లపాటి శ్రీనివాస్ , రాష్ట్ర కార్యదర్శి పీతల కృష్ణమూర్తి , రాష్ట్ర యూత్ అర్గానైజింగ్ కార్యదర్శి సుంకర రాజేష్ , మహిళా అధ్యక్షురాలు వెలగపల్లి బేబీ సరోజిని , పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎనుగుపల్లి చంద్రశేఖర్ , రాష్ట్రం సహాయ కార్యదర్శి మరే సామ్యుల్ , పంతగాని సురేష్ జంగారెడ్డిగూడెం పట్టణ అధ్యక్షుడు వెంపల రాజు మాలమహానాడు పట్టణ కార్యదర్శి సింగవరపు మనోజ్ పాలకొల్లు యూత్ అధ్యక్షుడు మండపాటి జోసెప్, చాబతుని రవి , పోంద్రు రామారావు,సోడబత్తుల బాలస్వామి, గుంజుతీస్తు, వరిగంజి రామకృష్ణ, పొంగులేటీ విజాయికుమార్, సోడా బత్తుల సమరం, కె. నాన్ని, డి . రాజేష్, కంట్రరామపు మరియు మాల మహానాడు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అడవితల్లి ఒడిలో అంధకారం





పులిచెర్ల అంకమ్మ,పెద్ద చెరువు చెంచుగూడెం,భర్త చనిపోయాడు,గత 6 సంవత్సరాల నుంచి రేషన్ కార్డు లేదు.



ఈమె పేరు అర్తి నాగమ్మ,కొట్టాల చెరువు చెంచుగూడెం,భర్తను కోల్పోయి,గత 12 సంవత్సరాల నుంచి వితంతు పింఛన్ కోసం ఎదురుచూస్తున్న చెంచు గిరిజన మహిళ.



ఉత్తలూరి అంకమ్మ,పెద్ద చెరువు చెంచుగూడెం, భర్త చనిపోయాడు,గత 6 సంవత్సరాల నుంచి రేషన్ కార్డు లేదు.



**-నల్లమల గిరిజనులకు అందని 'పింఛన్' బాసట...!**

**-నల్లమల గుండెల్లో అధికారుల నిర్లక్ష్యం - పెన్షన్ల కోసం చెంచు గిరిజనుల నిరీక్షణ**

**-అర్హత ఉన్నా అందని సాయం**

**-ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం**

**-పేపర్లకే పరిమితమైన సంక్షేమం-అడవి బిడ్డల ఆవేదన వినేదెవరు?**

**-పెన్షన్లు రాక వితంతువులు, వికలాంగుల రోదన**

**-ప్రభుత్వం, సంక్షేమ యంత్రాంగం తక్షణమే స్పందించాలి:-**

**-జవహర్ నాయక్ (గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు)**

నంద్యాల ఆగస్టు9 వార్త సాక్ష్యం

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా నంద్యాల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులకు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్ సమస్యలను విన్నవిస్తూ పాలకులు మారుతున్నారు తప్ప, పద్ధతులు మారుతున్నాయని ప్రకటనలు గుప్పిస్తున్నారు.. కానీ నల్లమల అటవీ ప్రాంతంలో నివసించే చెంచు గిరిజనుల బతుకుల్లో మాత్రం ఎలాంటి వెలుగులు నిండడం లేదన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయని అధికారులు చెబుతున్న మాటలన్నీ అటవీ సరిహద్దుల దాకా కూడా వెళ్లడం లేదనడానికి నల్లమల గూడెంలలో నెలకొన్న పరిస్థితులే సజీవ సాక్ష్యం అని అన్నారు.కేవలం ఒక్క అర్తి నాగమ్మ మాత్రమే కాదు, నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని అనేక గూడెంలో ఉన్న ఎంతో వికలాంగులు, భర్తను కోల్పోయిన వితంతువులు గత కొన్నేళ్లుగా పింఛన్లు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. శారీరక వైకల్యం ఉన్నవారు, ఆసరా లేక నిస్సహాయ స్థితిలో ఉన్న వితంతువులు ఆకలితో అలమటిస్తూ దీనస్థితిలో కాలాన్ని వెళ్లదీస్తున్నారు.

**-కాళ్లరిగేలా తిరిగినా కరుణించని అధికారులు**

పింఛన్ల కోసం ఆయా గ్రామాల్లోని, చెంచు గిరిజనులు కాళ్లరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గూడెంల నుంచి మైళ్ల కొద్దీ దూరం నడిచి వచ్చి, అధికారుల కాళ్లవేళ్లా పడి మొర పెట్టుకున్నా ఫలితం లేకుండా పోతోందనీ అన్నారు. "అప్లికేషన్ పెట్టాం.. పరిశీలిస్తున్నాం.. పైఅధికారులకు పంపాం" అనే మూస సమాధానాలు తప్ప, ఏ ఒక్క నిరుపేదకీ శాశ్వత పరిష్కారం చూప డం లేదు. కార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తులు సమర్పించడానికే వారి దగ్గరున్న అరాకొరా డబ్బులు ఖర్చయిపోతున్నాయని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారనీ అన్నారు.

**-ప్రభుత్వం, స్థానిక యంత్రాంగ వైఫల్యం**

గిరిజనాభివృద్ధి కోసం ఐటీడీఏ డిపార్ట్మెంట్ వంటి ప్రత్యేక సంస్థలు, ప్రత్యేక నిధులు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి అధికారుల అలసత్వం వల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదన్నారు.స్థానిక పంచాయతీ, మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు అటవీ ప్రాంత గూడెంలను సందర్శించి సర్వేలు నిర్వహించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కాగితాల మీద లెక్కలు చూపించడానికే పరిమితమైన స్థానిక యంత్రాంగం కనీస మానవత్వంతో వ్యవహరించకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని కొత్త పథకాలు ప్రవేశపెట్టినా, సమాజంలో అత్యంత వెనుకబడిన ఈ గిరిజనులకు అవి అందనప్పుడు ఆ పథకాలకు అర్థం ఏముంది? ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం గూడెంలకు రావడం తప్ప, గెలిచాక వీరి అవస్థలను పట్టించుకోవడం లేదని స్థానిక గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి అని అన్నారు.

**-ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని, ప్రతీ గూడెంలో ప్రత్యేక పింఛన్ క్యాంపులు నిర్వహించి, అర్హులైన ప్రతీ వికలాంగుడికి, వితంతువుకి తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అడవి బిడ్డల ఆకలి కేకలను అణచివేయకుండా ఆసరాగా నిలవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్ నాయక్, గిరిజనులు, చెంచు గిరిజనుల హక్కుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారన్నారు.

## పట్టణ ప్రజా సమస్యలు పరిష్కరించాలని గడప గడప కు పాదయాత్ర-సీపీఐ





ఆత్మకూరు ఆగస్టు 9 వార్త సాక్ష్యం

పట్టణ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అర్బన్ నగర్, అప్పలరావు, వీధి వెంగల్ రెడ్డి నగర్,బిలాల్ మసీదు ఏరియాలలో ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు, టి. ప్రతాప్ లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణం లో అర్హులైన నిరుపేదలకు2 సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని, వెంగల్ రెడ్డి కాలనీలో డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించాలని వారు మున్సిపల్ కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమం లో పట్టణ నాయకులు దూద్ పీరా, బిసన్న,లల్లూ, చాంద్ బాషా, సుధాకర్, యేసేపు, అన్వర్ బాషా మహిళ నాయకులు మూర్తు జాబీ, రానెమ్మ శిరీష, నాగశేషమ్మ, ఏఐఎస్ఎఫ్ లీడర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆర్థిక సాయం

సిరిసిల్ల ఆగస్టు 9 వార్త సాక్ష్యం



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి బోయినపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గడ్డం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన మిర్యాలగూడ కరాటే మాస్టర్

నల్గొండ ఆగస్టు 9 వార్త సాక్ష్యం :



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ బంటు రామారావు అరుదైన ఘనత సాధించారు. విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల 'ది లార్జెస్ట్ కరాటే డిస్ప్లే' విభాగంలో 1000 మందికి పైగా పాల్గొన్న ప్రదర్శనకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక గుర్తింపు లభించింది. ఈ ప్రదర్శనలో బంటు రామారావు అత్యంత ప్రతిభ కనబరచగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు అలిస్టర్ రిచర్డ్స్ అభినందనలు తెలియజేస్తూ అఫీషియల్ సర్టిఫికేట్‌తో పాటు గోల్డ్ మెడల్‌ను జారీ చేశారు. ఈ అరుదైన అవార్డును అందుకున్న బంటు రామారావును ఆదివారం పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జాతీయ కమిటీ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడారు. గత 35 సంవత్సరాలుగా 10 వేల మందికి పైగా బాలబాలికలకు కరాటే శిక్షణ ఇస్తూ.. ఎంతో మందిని కరాటే మాస్టర్లుగా తీర్చిద్దిన రామారావుకు గిన్నిస్ గోల్డ్ మెడల్ రావడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ తెల్ల దొరలను పారదోలిన చివరి ఉద్యమం క్విట్ ఇండియా

**-ఉద్యమం... ఆ ఉద్యమం స్ఫూర్తితో ఈ పాలకులను గద్దె దింపాలి.**

**-ప్రజా సంఘలు( ఎస్ కే యం ) నేడు జరిగే,. జైలు భరోను జయప్రదం చేయండి**

ఆత్మకూరు ఆగస్టు 9 వార్త సాక్ష్యం




భారతదేశంలో బ్రిటిష్ తెల్లదొరాలను పారదొలిన చివరిరోజే క్విట్ ఇండియా అని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, మండల నాయకులు రామ్ నాయక్,ఏపీ కౌలు రైతు ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుధాకర్,, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా,నాయకులుఎన్.స్వాములు, ఎస్ఎఫ్ఐ నాయకులు దినేష్ లు అన్నారు ఆదివారం పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో కార్మికులకు కనీస వేతన చట్టం 26000 వేల రూపాయలను ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, వ్యవసాయం చేసే రైతులకు మద్దతు ధరలను ప్రకటించాలని, అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎల్లినో ప్రభావంతో వర్షాలు పడక కరువు ఉన్నందున,తీవ్రంగా నష్టపోయిన రైతులు,కౌలురైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలన్నింటినీ రద్దు చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించాలని దేశంలో 554 ప్రజాసంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ( ఎస్ కే యం ) పిలుపులో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో 10 తారీకు క్విట్ ఇండియాఉద్యమం స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమం విజయవంతం చేయాలని వారన్నారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న కనీస వేతన చట్టం, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత, మహిళా కార్మికుల హక్కులను రద్దుచేసి యాజమాన్యాలకు ఊడిగం చేసే లా నాలుగు లేబర్ కోడ్లను తేవడం దుర్మార్గం జాతీయ ఉపాధి హామీ పనులను నీరుగారిచే విధంగా చట్టాలను మార్చి పేదలకు పనులు కల్పించకుండా, ఉపాధి పనులకు నిధులు అరకొరగా కేటాయిస్తూ వ్యవసాయ కూలీలను అన్యాయాలకు గురి చేస్తున్నారని వారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రేపు జరగబోయే జైల్ బరో కార్యక్రమాన్ని కార్మికులు రైతులు కౌలు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/29/A9153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## కొడుకుపై గొడ్డలితో దాడి చేసిన తండ్రి అరెస్ట్




రాజన్న సిరిసిల్ల ఆగస్టు 9 వార్త సాక్ష్యం :

కొడుకుపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన తండ్రిని కోనరావుపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు అలియాస్ రాఘవరెడ్డికి ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు.కుమారుడు రాజేందర్ ఎలాంటి పని చేయకుండా తండ్రిని వేధించడంతో పాటు కొట్టడం,అప్పులు చెల్లించకుండా గొడవలు చేస్తుండేవాడని తెలిపారు.ఈ క్రమంలో ఆగస్టు 8న ఫ్యాన్ విషయంలో తండ్రి, కొడుకుల మధ్య గొడవ జరగగా రాజేందర్ తండ్రిపై దాడి చేశాడు.దీంతో ఆగ్రహానికి గురైన రాఘవరెడ్డి అదే రోజు సాయంత్రం నిద్రిస్తున్న రాజేందర్‌పై గొడ్డలితో తల,ముఖంపై దాడి చేశాడు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజేందర్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు రాఘవరెడ్డిని ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేసిన ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి,స్టేషన్ సిబ్బందిని చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రవీందర్ అభినందించారు.

# విద్య ప్రైవేటీకరణ-- కాషాయీకరణను తిప్పికొడతాం






**-ప్రభుత్వ విద్యను కాపాడుతాం ఎఐఎస్ఎ**
**-రాయలసీమ యూనివర్సిటీలో ఎఐఎస్ఎ 36 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విక్టరీ మార్చ్**

కర్నూలు ఆగస్టు 9 వార్త సాక్ష్యం

ఐసా - సిపిఐ (ఎమ్ ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాయలసీమ యూనివర్సిటీలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ 36 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా విక్టరీ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ రసూల్, ఐసా రాష్ట్ర కార్యదర్శి స్వామిదాసుగారి నాగార్జున పాల్గొని జెండా ఆవిష్కరించారు...విద్య, ప్రగతి, ప్రజాస్వామ్యం లక్ష్యాలతో 1990 ఆగస్ట్ 9 ఉత్తం ప్రదేశ్ అలహాబాద్ లో ఏర్పడిన ఐసా నేటికి 36 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతర పోరాటాలను నిర్మిస్తోందన్నారు. భగత్‌సింగ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ లక్ష్యాలను కామ్రేడ్ చంద్రశేఖర్ విప్లవ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఐసా కృషి చేస్తోంది.పేద, మధ్యత రగతి, అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచేందుకు, ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు ఐసా ముందుండి పోరాడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్ఈపి--2020 విధానాలు విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వైపు నడిపిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు తగ్గిస్తూ, ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రోత్సాహం కల్పించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య మరింత దూరమవుతోందని అన్నారు. విద్యను వ్యాపార వస్తువుగా కాకుండా ప్రతి ఒక్కరి హక్కుగా గుర్తించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ఐసా పోరాడుతుందన్నారు. జెన్-జీ ఉద్యమం దేశ యువతలో కొత్త రాజకీయ చైతన్యానికి నాంది పలికింది.ఈ చైతన్యాన్ని విద్యార్థి--యువజన ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లడంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పోరాటం ముగింపు కాదు.. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని స్పష్టం చేస్తూ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని, ఎన్ఈపి-2020ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారని పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. జీవో 77 రద్దు చేస్తాం అన్న హామీ ఏమైంది? అధికారంలోకి వచ్చి హామీలను మరిచిపోయారా? సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలనీ డిమాండ్ చేశారు..దేశంలో అధికారంలో ఉన్న పాలకులు ప్రజా సంక్షేమం, ప్రభుత్వ విద్య, ఉపాధి సమస్యలను పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ప్రజల అసలు సమస్యలైన నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యా--వైద్య రంగాల సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లిస్తోందని బీజేపీ హఠావో దేశ్ బచావో పిలుపునిచ్చారు. కుల వివక్ష, మతతత్వం, విద్యారంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ఐసా పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ ఎల్) లిబరేషన్ నాయకులు మహేంద్ర,షేక్ షబ్బీర్ ఐసా జిల్లా కన్వీనర్ సాయి పవన్ ఐసా నాయకులు సూర్య,రామ్, యశ్వంత్, హర్ష ,శశి ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం.. అక్రమ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం





**-ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్‌లో మూడు ప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు**
**-ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు**

నంద్యాల ఆగస్టు 9 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలతో ఆదివారం ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో పలు గ్రామాలలో కృష్ణాపురం, వెంకటాపురం, పెద్దనంతాపురం గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో 15 క్వార్టర్ మద్యం సీసాలు 180 స్వాధీనం చేసుకుని, ఒకరిపై కేసు నమోదు చేశారు. అలాగే శ్రీశైలం మండల పరిధిలో సిఐ ఆధ్వర్యంలో సున్ని పెంట గ్రామంలోని లంబాడీ కాలనీలో నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో 10 లీటర్ల అక్రమ సారా స్వాధీనం చేసుకుని, ఒకరిపై కేసు నమోదు చేశారు. నందికొట్కూరు పట్టణంలోని సీఐ ఆధ్వర్యంలో శికారిపేటలో నిర్వహించిన తనిఖీల్లో 5 లీటర్ల అక్రమ సారా స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 30 లీటర్ల బెల్లం ఊటను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ల అనంతరం ఆయా ప్రాంతాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల సిఐలు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనసైబర్ మోసాలపై అప్రమ త్తత ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలు బాల్య వివాహాల నివారణ మహిళల భద్రత రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు.శక్తి యాప్ వినియోగం అత్యవసర సమయంలో డయల్ 100/112 సేవలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



అనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు, అక్రమ కార్యకలాపాలకు తావులేకుండా పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు ప్రజలకు వివరించారు.

## మోడీ పుష్కర పాలన అస్తవ్యస్తం :సిపిఎం




ఆత్మకూరు ఆగస్టు 9 వార్త సాక్ష్యం

మోడీ అధికారం చేపట్టి పుష్కర కాలమైన అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసి దేశాన్ని అస్తవ్యస్తంగా మార్చేశారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం,అన్నారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశం పార్టీ మండల కార్యదర్శి పి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 సంవత్స రాలుగా అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. 2014 ఎన్నికల ముందు 100 రోజుల్లోనే నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి అకౌంట్లో 15 లక్షలు వేస్తానని హామీ ఇవ్వడం కాకుండా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని రూపాయి విలువ పతనం కాకుండా కాపాడుతానని అధికారం చేపట్టి నల్లధనాన్ని వినికి తీసుకురాకపోగా లక్షల కోట్ల బ్యాంకు అప్పు చేసిన మోడీ లలిత్ మోడీ విజయ్ మాల్యా లాంటి వారికి కాపలా దారుడుగా మారారని విమర్శించారు. 400 ఉన్న గ్యాస్ ధర 1100 పెంచి నిత్యావసర సరుకుల ధరలను ఆకాశాన్ని అంటుతున్నాయని డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు గుర్రం వేగం కంటే ఎక్కువగా పరిగెడు తున్నాయని దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితం దుర్భరంగా మారిందని రైతుల ఆదా యాన్ని డబల్ చేస్తానన్న మోడీ 12 ఏళ్ల పాలనలో 4,50, 000 మంది ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు చివరకు పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేకపోవడం వల్ల 21 మంది నీటి విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారన, అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభు త్వం మహిళల ఆర్థిక భరోసా కోసం 1500 రూపా యలు ప్రతినెలా ఇస్తామన్న హామీ అమలు ఎక్కడ జరగడం లేదన్నారు. ప్రతి పేదవానికి ఇంటి స్థలం పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని నిర్మాణా నికి ఐదు లక్షల రూపా యలు ఇస్తామని హామీ ఇచ్చిన నేటికీ అమలు నోచుకోక పోవడం అన్నారు. యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా వారికి ఇస్తామన్న నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదని అన్నారు. తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. దేశంలో ఏ ఒక్కరికి న్యాయం చేయడానికి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిపిఎం పార్టీ కార్య కర్తలు నాయకులు ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలోసిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, కొత్తపల్లి మండలం కార్యదర్శి స్వాములు, నాయ కులు పుల్లమ్మ బాయి, ఏ. సువ ర్ణమ్మ, నూర్జ హాన్, నాగమ్మ, డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, వీరన్న, పి. భాస్కర్,సద్దాం హుసేన్, పక్కీరయ్య, నాగేశ్వ రరావు పాలశివుడు, ఏ. కిరణ్, రమణ, దినేష్ సాయి, జబ ఉల్లా మహమ్మద్ రఫీ,రైట్ బాష, తుమ్మ లూరు శివకుమార్,దేవకుమార్ తదిత రులు పాల్గొ న్నారు.

# ప్రేమ పేరుతో మోసం.. ప్రియుడిపై యువతి ఫిర్యాదు

ఉప్పల్ ఆగస్టు 9 వార్త సాక్ష్యం:

పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం కొనసాగించి, అనంతరం వివాహానికి నిరాకరించాడని ఓ యువతి పోలీసులను ఆశ్రయించింది. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన 26 ఏళ్ల యువతికి పెద్దపల్లి జిల్లా నీరుకళ్లకు చెందిన అశోక్ (31)తో 2017లో ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పరిచయం ఏర్పడింది. తొలుత స్నేహంగా ఉన్న వీరిద్దరూ 2021 నుంచి ప్రేమలో ఉన్నట్లు యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ క్రమంలో ఇద్దరూ కలిసి పలు ప్రాంతాలకు వెళ్లినట్లు, ఉప్పల్‌లోని అద్దె గదులతో పాటు ఓయో రూమ్‌లలో కూడా ఉన్నట్లు బాధితురాలు తెలిపింది. ఆయా సందర్భాల్లో అశోక్ తనతో శారీరకంగా సన్నిహితంగా ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తమ ప్రేమ వ్యవహారం 2025లో ఇరు కుటుంబాలకూ తెలిసిందని ఆమె తెలిపింది. అయితే కులాంతర వివాహానికి అశోక్ కుటుంబ సభ్యులు అంగీకరించలేదని యువతి ఆరోపించింది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది జూన్ 21న అశోక్‌కు మరో యువతితో నిశ్చితార్థం చేసేందుకు కుటుంబ సభ్యులు నిర్ణయించినట్లు పేర్కొంది. తనను వివాహం చేసుకోనని అశోక్ స్పష్టం చేయడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపింది. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శు క్రవారం కేసు నమోదు చేసిన పోలీసులు.. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న



ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.